www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

ఆదిలాబాద్ 20



మంగళవారం 30 ఆగస్టు 2016

ఆంధ్రజ్యోతి

5*

ఉట్నూర్

ఆదిలాబాద్ । మంగళవారం 30 ఆగస్టు 2016

ఉట్నూర్ । ఇంద్రవెల్లి । నార్నూర్ । సిర్పూర్(యు) । జైనూర్ । జన్నారం

## జ్వరాలు, ఇతర వ్యాధులపై అవగాహన

ఇంద్రవెల్లి : మండల కేంద్రంలోని గిరి జన సంక్షేమ బాలికోన్నత పాఠశాల, మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఎదుట గల కేస్లాపూర్ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో సోమవారం స్ఫూర్తి సొసైటీ ఫర్ ఎడ్యుకేషన్ అండ్ క్రాఫ్ట్ హైదరాబాద్ ఆధ్వర్యంలో సోమవారం బొమ్మల నాటికలతో ఏజెన్సీ ప్రాంతంలో జ్వరాలు, ఇతర వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మావ జీవ, మావ ఆస్తి అనే పేరుతో గిరిజన ఉపాధ్యాయులు హెచ్కే పునేష్ రాసిన నృత్యరూపకాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ పద్మిని రంగరాజన్, ఏటీడబ్ల్యూవోలు ఆత్రం బాస్కర్, సత్యవతి, హెచ్ఎం కాత్లే గంగారాం, నైతం విజయలక్ష్మి పాల్గొన్నారు.